## 34. దుఃఖము మరియు విచారకర సమయంలో పఠించు దుఆ

١٢٠ – «اللَّهُمَّ إِنِّي عَبْدُكَ، ابْنُ عَبْدِكَ، ابْنُ أَمَتِكَ، نَاصِيَتِي بِيَدِكَ، مَاضٍ فِيَّ حُكْمُكَ، عَدْلٌ فِيَّ قَضَاؤُكَ، أَسْأَلُكَ بِكُلِّ اسْمٍ هُوَ لَكَ، سَمَّيْتَ بِهِ

نَفْسَكَ، أَوْ أَنْزَلْتَهُ فِي كِتَابِكَ، أَوْ عَلَّمْتَهُ أَحَدًا مِنْ خَلْقِكَ، أَوِ اسْتَأْثَرْتَ بِهِ فِي عِلْمِ الْغَيْبِ عِنْدَكَ، أَنْ تَجْعَلَ الْقُرْآنَ رَبِيعَ قَلْبِي، وَنُورَ صَدْرِي، وَجَلاَءَ حُزْنِي، وَذَهَابَ هَمِّي».

**120. అల్లాహుమ్మ ఇన్నీ అబ్దుక, ఇబ్ను అబ్దిక, ఇబ్ను అమతిక, నాసియతీ బియదిక, మాదిన్ ఫియ్య హుక్ముక, అద్లున్ ఫియ్య ఖదాఉక, అస్అలుక బికుల్లిస్మిన్, హువలక సమ్మైత బిహీ నఫ్సక, అవ్ అన్జల్తహూ ఫీ కితాబిక అవ్ అల్లమ్తహూ అహదన్ మిన్ ఖల్ఖిక అవ్ ఇస్తాసర్త బిహి ఫీ ఇల్మిల్ గైబి ఇన్దక, అన్ తజ్అలల్ ఖుర్ఆన రబీఅ ఖల్బీ, వ నూర సద్రీ, వ జలాఅ హుజ్నీ, వదహాబ హమ్మీ.**[1]

ఓ అల్లాహ్! నిశ్చయంగా నేను నీ దాసుడిని, నీ దాసుడి కుమారుడిని, నీ దాసురాలి పుత్రుడను, నా నొసలు, ముంగురులు నీ చేతిలో ఉన్నాయి. నీ ఆజ్ఞ నాలో కొనసాగుతున్నది నా కొరకై నీ తీర్పు న్యాయసమ్మతమైనది. నీ నామములన్నింటితో, వేటినైతే నీవు నీ కొరకుపెట్టుకున్నావో, లేదా నీ గ్రంథంలో అవతరింపజేసావో, లేదా నీ సృష్టిలో ఎవరికైనా తెలిపావో, లేదా నీ అగోచర జ్ఞానంలోనే ఉంచాలని నిశ్చయంచుకున్నావో, ఆ నామములన్నింటితో నిన్ను అడుగుచున్నాను – ఖుర్ఆన్ ను నా మనసుకు వసంతముగా, హృదయానికి కాంతిగా, నా మనోవేదనను దూరం చేసే దానిగా, నా దుఃఖాన్ని దూరం చేసేదిగా చేయమని వేడుచున్నాను.

1. అహ్మద్ 1/391 మరియు అల్బానీ సహీహ్ అన్నారు.

١٢١- «اللَّهُمَّ إِنِّي أَعُوذُ بِكَ مِنَ الْهَمِّ وَالْحَزَنِ، وَالْعَجْزِ وَالْكَسَلِ، وَالْبُخْلِ وَالْجُبْنِ، وَضَلَعِ الدَّيْنِ وَغَلَبَةِ الرِّجَالِ».

**121. అల్లాహుమ్మ ఇన్నీ అఊదుబిక మినల్ హమ్మి వల్ హుజ్ని, వల్ ఇజ్జి, వల్ కసలి, వల్ బుఖ్లి వల్ జుబ్ని వదలఇద్ దైని, వ గలబతిర్ రిజాల్.**[1]

ఓ అల్లాహ్! నేను ఆందోళన మరియు దుఃఖాల నుండీ, దీనత్వం మరియు సోమరితనము నుండీ, పిసినారితనము మరియు పిరికితనము నుండీ, అప్పుల భారం నుండీ మరియు నాపై ప్రజలు పెత్తనం చలాయించటం నుండి, నీ శరణు కోరుచున్నాను (బుఖారీ).

1. అల్ బుఖారీ 7/158 రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ దుఆ యొక్క పఠన అధికంగా చేసేవారు. అల్ ఫతహ్ సహీహ్ అల్ బుఖారీ 11/173.